క్లుప్తంగా

కమనీయం.. గణపతి కల్యాణం



గణపతి కల్యాణాన్ని తిలకిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

పెదగంట్యాడ: జీవీఎంసీ 76వ వార్డు పరిధి నడుపూరులో వేంచేసియున్న సంకట మోచన గణపతి ఆలయం వార్షికోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. విశేష పూజలు, అర్చనలు, హోమాలు చేశారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత గణపతి కల్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశాఖ స్టీల్ ప్లాంట్ టౌన్ అడ్మిన్ (హెచ్‌వోడీ) చంద్రశేఖర్, ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మంత్రి నరసింహమూర్తి, మంత్రి శంకరనారాయణ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

అక్కిరెడ్డిపాలెం: కొత్త విద్యుత్ పోల్స్ ఏర్పాటు, విద్యుత్ లైన్ల మార్పిడి కారణంగా 68వ వార్డు పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని మింది విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ భీమరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మింది, అక్కిరెడ్డిపాలెం, శీలానగర్ కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

గాజువాక : కాంగ్రెస్ పార్టీ గాజువాక నాయకులు గురువారం ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు చేపట్టిన ప్రజాక్షేత్ర యాత్ర సందర్భంగా గాజువాక నాయకులు తొలుత ఇక్కడ ర్యాలీ నిర్వహించి, అనంతరం ఆ యాత్రకు బయల్దేరి వెళ్లారు. సీసీసీ ప్రతినిధి జెర్రిపోతుల ముత్యాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చే దిశగా ఈ యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గవర వెంకట రమణారావు, స్వర్ణ, కొవిరి కోదండరావు, ఉరుకూటి అచ్చిబాబు, దొమ్మేటి రమణారావు, యరబాల భూలోక, కొవిరి దేముడు, మురళి, కృష్ణారావు, సింహాచలం, బసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోనల్ సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలు



ఉద్యోగులకు అవార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక : జీవీఎంసీ గాజువాక జోన్‌లో విధులు నిర్వహిస్తున్న పలువురు అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. గాజువాక జోనల్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల్లో ఈ అవార్డులను ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతులమీదుగా వాటిని ఉద్యోగులకు ప్రదానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి అంకిత భావంతో పని చేసి, ప్రజల మన్ననలను పొందాలన్నారు. కార్యక్రమంలో గాజువాక జోనల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మది నిండా మువ్వన్నెల జెండా

- వాడవాడలా జాతీయ పతాక రెపరెపలు
- రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

మువ్వన్నెల జెండా వాడవాడలా రెపరెపలాడింది. రాజ్యాంగ స్ఫూర్తిని మదినిండా నింపుకొని అధికారులు త్రివర్ణపతాకాన్ని ఎగరవేశారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, విద్యాలయాలు, సంస్థలు, బ్యాంకుల వద్ద గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగనిర్మాత బి.ఆర్.అంబేడ్కర్‌కు ఘన నివాళులర్పించారు.



పెదగంట్యాడ జంక్షన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



స్టీల్‌ప్లాంట్ డీఏవీ పాఠశాలలో ఆకట్టుకున్న విద్యార్థుల స్కిట్



భెల్ మైదానంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న విద్యార్థులు



విజ్ఞాన్స్ హైస్కూల్‌లో విద్యార్థుల విన్యాసం

పెదగంట్యాడ: రిపబ్లిక్ డే సందర్భంగా పెదగంట్యాడ జంక్షన్‌లో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మువ్వన్నెల పతాకాన్ని ఎగరవేశారు. వైఎస్సార్‌సీపీ 75వ వార్డు అధ్యక్షుడు గొందేశి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మార్టుపూడి పరదేశి, గొందేశి మహేశ్వరరెడ్డి, పిట్టా రెడ్డి, వెంపాడ అప్పారావు, గంట్యాడ గురుమూర్తి, ధర్మాల శ్రీను పాల్గొన్నారు.

- 74వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి జెండా ఎగరవేశారు. దయాల్ నగర్‌లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం వద్ద జరిగిన వేడుకల్లో భాగంగా బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.
- 77వ వార్డు నడుపూరులో కొత్తగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలో కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి జెండా ఆవిష్కరించారు.
- 76వ వార్డు నడుపూరు, హౌసింగ్ బోర్డు కాలనీల్లో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు దొడ్డి రమణ జెండా ఎగరవేశారు. నడుపూరు గాంధీపార్కులో కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు మంత్రి శంకరనారాయణ జెండా ఆవిష్కరించారు.
- **అక్కిరెడ్డిపాలెం:** ఆటోనగర్ ఐలాలో ఏపీఐఐసీ జెడ్ఎం సీహెచ్.రంగయ్య త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఐలా కమిషనర్ కె.సూర్యనారాయణ, చైర్మన్ కె.సత్యనారాయణ రెడ్డి (రఘు), కార్యదర్శి చీకటి సత్యనారాయణ, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.
- విశాఖ ఆటోనగర్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (వాసివా)లో వాసివా ఉపాధ్యక్షుడు ఇ.కృష్ణ ప్రసాద్ త్రివర్ణ పతాకాన్నిఎగరవేశారు. కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.
- ఎంఎస్‌ఎంఈలో ఇన్‌చార్జి ఏడీ జి.వి.ఆర్. నాయుడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. విశాఖ డెయిరీలో త్రివర్ణ పతాకాన్ని డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, శీలానగర్ కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో ఎండీ డాక్టర్ పి.సతీష్ కుమార్ జెండా ఎగురవేశారు.
- అక్కిరెడ్డిపాలె జెడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం ఎం.ఎల్.ఎస్.కాంతం, మింది స్కూల్‌లో హెచ్‌ఎం పి.వి.ఎస్.ఎస్.ఆంజనేయ, మిందిలో 68వ వార్డు సచివాలయ కార్యదర్శులు జెండాను ఎగరవేశారు.
- తుంగ్లాం ప్రాథమిక పాఠశాలలో, హరిజన జగ్గయ్యపాలెం, కాపుతుంగ్లాం సచివాలయాల్లో, బి.ఆర్.అంబేడ్కర్ యువజన సేవా సంఘం వద్ద కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి జెండాను ఎగరవేశారు. హరిజనజగ్గయ్యపాలెం ప్రాథమిక పాఠశాలలో గ్రామ నాయకులు పెట్ల అప్పారావు, గుమ్మిడి రామాంజనేయులు జెండాను ఎగురవేశారు.
- 68వ వార్డు పంచవటిలో పోవా ప్రతినిధులు పి.చిన్నారావు, రామ్మోహనరావు, ఎస్.మానస, పెండా మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి: అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఉష పతాకావిష్కరణ చేశారు. మహాత్మాగాంధీ, మదర్ థెరిసా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ కృష్ణమూర్తి, రమేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

- దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో రెక్టార్ వి. మధుసూదనరావు జెండా ఎగరవేశారు.
- అగనంపూడి జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ వి. సుశీల్ కుమార్ పతాకావిష్కరణ చేశారు.
- ఫార్మాసిటీ కాలనీలోని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి జెండా ఎగరవేశారు.
- లంకెలపాలెం హైస్కూల్‌లో హెచ్‌ఎం రౌతు నాగేశ్వరరావు జెండా ఎగరవేశారు. కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
- పినమడక హైస్కూల్‌లో పూర్వ హెచ్‌ఎం చీకటి ధనంజయ నాయుడు, అగనంపూడి హైస్కూల్‌లో హెచ్‌ఎం కృష్ణారావు జెండా ఎగరవేశారు.

గాజువాక : జోనల్ కార్యాలయంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యాలయ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్సీ పి.సింహాచలం, 72వ వార్డు కార్పొరేటర్ ఎ.జె.స్టాలిన్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

- 72వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. మహిళా విభాగం వార్డు అధ్యక్షురాలు పి.ధనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉరుకూటి అప్పారావు, మధుసూదనరెడ్డి, శ్రీరాములు, రామిరెడ్డి పాల్గొన్నారు.
- పాతకర్ణవానిపాలెం ప్రాథమిక పాఠశాలలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని రాంబాయి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ గాజువాక కో–ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, నాయకులు పాల్గొన్నారు.
- స్థానిక విజ్ఞాన్స్ హైస్కూల్‌లో విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపాల్ కౌసర్ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో..

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ఈడీ (వర్క్స్) బిల్డింగ్ వద్ద జరిగిన కార్యక్రమంలో సీజీఎం (వర్క్స్) అభిజిత్ చక్రవర్తి జెండా ఎగరవేశారు. పలువురు జీఎంలు, విభాగాధిపతులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

- ఉక్కు డీఏవీ పాఠశాలలో స్కూల్ కమిటీ చైర్మన్ కె. సంజీవరావు జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు, దేశభక్తిని ప్రతిబింబించే నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ మీనా రోని తదితరులు పాల్గొన్నారు.
- చైతన్య పబ్లిక్ స్కూల్, సృష్టి వరల్డ్ పాఠశాలల్లో డైరెక్టర్ పి. సుశీలారాణి జెండా ఎగురవేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె. శైలజ, ఇ. చంద్రిక తదితరులు పాల్గొన్నారు.
- ఉక్కు అధికారుల సంఘం (సీ) భవన్‌లో జరిగిన వేడుకల్లో స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (ఫైనాన్స్) వి.వి. వేణుగోపాలరావు జాతీయ జెండాను ఎగరవేశారు. సీ ప్రధాన కార్యదర్శి కె.వి.డి. ప్రసాద్, చంద్ర వెంకటేశ్వరరావు, లోకేష్, సీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.
- స్టీల్ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కారు రమణ బి.ఎస్. రాజు, ఎస్.ఎ. నాయుడు, జి.వి. సుబ్బయ్య, రమణయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: 87వ వార్డు కణితి గాంధీబొమ్మ కూడలిలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్ రెడ్డి గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవింద్, దుగ్గపు దానప్పలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- 87వ వార్డు ఆర్‌హెచ్ కాలనీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా ఎగరవేశారు. గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. కోమటి రమాదేవి, ప్రగడ గోవిందరాజులు, కోనేటి పరిపాల్లి తదితరులు పాల్గొన్నారు.
- 86వ వార్డు డాక్‌యార్డ్ కాలనీ, కూర్మన్నపాలెంలో కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు ప్రశంసాపత్రం

స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ కానిస్టేబుల్ జి. అప్పారావు విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు గాను ప్రశంసాపత్రం పొందారు. నగరంలోని పోలీస్ బ్యారక్స్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రం అందుకున్నారు.



ఆటోనగర్ ఐలాలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తున్న ఏపీఐఐసీ జెడ్ఎం రంగయ్య



అగనంపూడి ఆస్పత్రిలో జెండా ఎగరవేస్తున్న సూపరింటెండెంట్ ఉష



గాజువాక జోనల్ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి



72వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..



పాతకర్ణవానిపాలెం ప్రాథమిక పాఠశాలలో..



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి



స్టీల్‌ప్లాంట్ సీ భవన్‌లో జెండా ఎగరవేస్తున్న డైరెక్టర్ వేణుగోపాలరావు

అంచనాకు మించి ఎగుమతులు

అగనంపూడి: దువ్వాడ వీఎస్ఈజెడ్ అంచనాలకు మించి ఎగుమతులు సాధించిందని దువ్వాడ వీఎస్ఈజెడ్ జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్ రోషిని అపరంజి కొరటి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వీఎస్ఈజెడ్‌పరిపాలనా భవనం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ గతేడాది కంటే అద్భుతమైన ప్రతిభ కనబర్చడంతో 29 శాతం అధికంగా ఎగుమతులు సాధించినట్లు చెప్పారు. స్పెసిఫైడ్ ఆఫీసర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



జెండాకు సెల్యూట్ చేస్తున్న రోషిని అపరంజి

మిషన్ 350 కి సంసిద్ధం

భెల్ ఇన్‌చార్జి జీఎం జితేందర్ రెడ్డి

అక్కిరెడ్డిపాలెం: భెల్ విశాఖపట్నం యూనిట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టౌన్ షిప్‌లోని మైదానంలో సంస్థ ఇన్‌చార్జి జీఎం ఎస్.జింతేదర్ రెడ్డి సీనియర్ వర్కర్ ఎస్.కృష్ణ చే త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయించారు. జీఎం మాట్లాడుతూ 2022–23 సంవత్సరం రూ.350 కోట్ల ఆదాయమే లక్ష్యంగా పెట్టుకుని మిషన్ 350 కోసం కార్మికులను, ఉద్యోగులను చైతన్యవంతులను చేశామన్నారు. 2023–24 సంవత్సరానికి రూ.472 కోట్లు ఆదాయాన్ని నిర్దేశించుకున్నామని చెప్పారు. సంస్థ సెక్యూరిటీ, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, విద్యార్థుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఫైర్ విభాగం నిర్వహించిన వాటర్ విన్యాసం ఆకట్టుకుంది. పలువురు సంస్థ అధికారులు, యూనియన్ నాయకులు ఉరుకూటి బాబూరావు, ప్రకాష్ పాల్గొన్నారు.



భెల్‌లో గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ఇన్‌చార్జి జీఎం జితేందర్ రెడ్డి



ఫార్మాసిటీ కాలనీ పాఠశాలలో జెండాకు సెల్యూట్ చేస్తున్న అతిథులు, ఉపాధ్యాయులు



జగనన్న కాలనీలో జెండా ఎగరవేస్తున్న కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ అప్పారావు



గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న తిప్పల దేవన్‌రెడ్డి

సరస్వతీ నమస్తుభ్యం..

- చిన్నారులకు వైభవంగా అక్షరాభ్యాసాలు
- చదువులమ్మకు ప్రత్యేక పూజలు



త్రిశక్తి దేవాలయంలో ప్రత్యేక అలంకరణలో సరస్వతీ దేవి



ఉక్కు త్రిశక్తి దేవాలయంలో సామూహిక అక్షరాభ్యాసాల్లో చిన్నారులతో కలసి పాల్గొన్న తల్లిదండ్రులు



హరిజనజగ్గయ్యపాలెం రామాలయంలో..

ఉక్కునగరం: శ్రీ పంచమి వేళ చిన్నారులంతా పలకా బలపం చేతబట్టి, చదువులమ్మ సన్నిధిలో ఓనమాలు దిద్దారు. సరస్వతీ అమ్మవారి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసాలు శాస్త్రోక్తంగా, వేడుకగా సాగాయి. స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లోని త్రిశక్తి దేవాలయం, హనుమాన్ దేవాలయాల్లో గురువారం సరస్వతీ పూజలు వైభవంగా జరిగాయి. త్రిశక్తి దేవాలయంలో సరస్వతీ దేవికి వేకువజామున పంచామృతాభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు ఫణిశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసాలకు తల్లిదండ్రులు తమ పిల్లలతో పెద్ద ఎత్తున హాజరయ్యారు. సాయంత్రం రుత్వికుల ఆధ్వర్యంలో మహాసరస్వతి మూల మంత్ర ప్రయుక్త అఖండ విద్యా హోమం నిర్వహించారు. అనంతరం సరస్వతీ దేవికి సహస్ర నాగవల్లి పత్ర సహిత శ్వేత పుష్పార్చన చేశారు. హనుమాన్ దేవాలయంలో ఉదయం సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తుల సమక్షంలో పుష్పాంజలి పూజ చేశారు. అక్షరాభ్యాసాల్లో పలువురు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి మహా హారతి అందజేశారు.

69వ వార్డులో..

అక్కిరెడ్డిపాలెం: బీహెచ్‌పీవీ కూడలిలోని ప్రసన్న గిరిపై కొలువైన సరస్వతీ దేవికి, 69వ వార్డు హరిజనజగ్గయ్యపాలెంలో గల రామాలయంలో కొలువైన సరస్వతీ అమ్మవారికి విశేష పూజలు చేశారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆలయ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా కుంచుమాంబ, దుర్గమాంబ తీర్థం



మైదానంలో స్టాల్స్ వద్ద సందడి

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో కుంచుమాంబ, దుర్గమాంబ అమ్మవార్ల తీర్థ మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. వేకువజాము నుంచే భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు బారులు తీరారు. సాయంత్రం అమ్మవారి ఆలయం మైదా నం పూర్తిగా విద్యుత్ కాంతులతో నిండిపోయింది. రంగుల రాట్నాలు, స్టాళ్లతో, కొనుగోలు దారులతో, అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో మైదానం కిక్కిరిసిపోయింది. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా డాన్స్ బేబీ డాన్స్ ఆకట్టుకుంది. ఆలయ కమిటీ ప్రతినిధులు సంద్రాన నూకరాజు, కామాడ రాంబాబు, బొడ్డు వెంకటనయన. రాధా సత్యారావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే నాగిరెడ్డి

ప్రభుత్వరంగ సంస్థల వల్లే ఆర్థికాభివృద్ధి

కూర్మన్నపాలెం: ప్రభుత్వరంగ పరిశ్రమల వల్లే దేశ ఆర్థికాభివృద్ధి మెరుగుపడుతుందని విశాఖ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 714వ రోజుకు చేరుకున్నాయి. దీక్ష శిబిరంలో సంస్థకు చెందిన ఎల్ఎంఎంఎం, ఎస్‌బీఎం విభాగాల కార్మికులు పాల్గొన్నారు. కార్మికులనుద్దేశించి పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, వరసాల శ్రీనివాస్, జె.రామకృష్ణ తదితరులు ప్రసంగించారు. సంపదను సృష్టించలేని కేంద్ర ప్రభుత్వానికి దేశ సంపదను అమ్మే హక్కు లేదన్నారు. ప్రజల ఆస్తిని కార్పొరేట్ కంపెనీలకు అమ్మడం అంటే తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడమే అవుతుందని విమర్శించారు. ఉక్కు ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం ఎన్ని అవరోధాలు సృష్టించినా నిలదొక్కుకుని విజయ పరంపరలో కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని, కేంద్ర ప్రభుత్వంపై గళమెత్తాలని అన్నారు. ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న ఉక్కు ప్రజాగర్జన సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కె.భాస్కర్, సీతారామరాజు, కె.సుబ్బరాజు, కె.వి.రవికుమార్, కార్మికులు పాల్గొన్నారు.



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న పోరాట కమిటీ నాయకులు

సందడిగా టీఆర్ఆర్ ట్రస్ట్ వార్షికోత్సవం

పెదగంట్యాడ: టీఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ 24వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ అధినేత తిప్పల రమణారెడ్డి ఆధ్వర్యంలో పెదగంట్యాడలోని దయాల్‌రెడ్డి విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకల్లో భాగంగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దల్లి గోవింద్, గడసాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.